# నరసింహ శతకము



శ్రీ మనోహర ! సురా ర్చిత ! సింధు గంభీర !
భక్తవత్సల ! కోటి భానుతేజ ।
కంజనేత్ర । హిరణ్య – కశ్యపాంతక శూర ।
సాధురక్షణ ! శంఖ చక్రహస్త !
ప్రహ్లాదవరద ! పా పధ్వంస ! సర్వేశ !
క్షీరసాగరశాయి ! కృష్ణవర్ణ !
పక్షివాహన ! నీల – భ్రమరకుంతలజాల !
పల్ల వారుణ పాద – పద్మ యుగళ !

తే॥ చారు శ్రీ చందనాగురు – చర్చితాంగ !
కుందకుట్మలదంత ! వై కుంఠ ధామ !
భూషణవికాస ! శ్రీ ధర్మ – పు ర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ పద్మలోచన ! సీసపద్యముల్ నీ మీఁదఁ
జెప్పఁబూనితినయ్య, చిత్తగింపు
గ ణ యతి ప్రాస లక్షణముఁ జూడఁగ లేదు
పంచ కా వ్య శ్లోక పఠన లేదు
అమరకాండత్రయం బరసి చూడఁగలేదు
శాస్త్రీయ గ్రంథముల్ చదువలేదు
నీ కటాక్షంబున నే రచిం చెదఁ గాని
ప్రజ్ఞ నాయది కాదు ప్రస్తుతింపఁ

తే॥ తప్పుపడ నేమి సద్భక్తి తక్కువౌనె?
చెఱకునకు వంక పోనేమి – చెడునె తీపి
భూషణ వికాస ! శ్రీ ధర్మ – పుర నివాస !
దుష్ట సంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నరసింహ! నీ దివ్య – నామ మంత్రముచేత
దురిత జాలము లెల్ల – ద్రోలవచ్చు
నరసింహ! నీ దివ్య – నామ మంత్రముచేత
బలువైన రోగముల్ – బాపవచ్చు
నరసింహ! నీ దివ్య – నామ మంత్రముచేత
రిపు సంఘముల సంహ – రింపవచ్చు
నరసింహ! నీ దివ్య – నామ మంత్రముచేత
దండహస్తుని బంట్ల – దఱుమవచ్చు

తే॥ భళిర ! నే నీ మహామంత్ర – బలముచేత
దివ్య వైకుంఠ పదవి సాధింపవచ్చు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ ఆదినారాయణా – యనుచు నాలుకతోడఁ
బలుక నేర్చినవారి – పాదములకు
సాష్టాంగముగ నమస్కార – మర్పణ జేఁసి
ప్రస్తుతించెదనయ్య – బహు విధముల
ధరణిలో నరులెంత – దండివారైనను
నిన్నుఁ గానని వారి – నే స్మరింప
మేము శ్రేష్ఠుల మంచు – మిడుకుచుండెడివారి
చెంతఁ జేరఁగబోను – శేషశయన

తే॥ పరమ సాత్వికులైన నీ – భక్తవరుల
దాసులకు దాసుఁడను సుమీ – ధరణిలోన
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ఐశ్వర్యములకు ని-న్ననుసరింపగలేదు
ద్రవ్య మిమ్మని వెంటc - దగులలేదు
కనక మిమ్మని చాలc - గష్టపెట్టగలేదు
పల్లకిమ్మని నోటc - బలుకలేదు
సొమ్ము లిమ్మని నిన్ను - నమ్మి కొల్వcగలేదు
భూము లిమ్మని పేరు - పొగడలేదు
బలము నిమ్మని నిన్ను - బ్రతిమాలగాలేదు
పశుల నిమ్మని పట్టు - బట్టలేదు

తే॥ నేను గోరిన దొక్కటే - నీలవర్ణ
చయ్యనను మోక్ష మిచ్చినc - జాలు నాకు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ మందుడనని నన్ను - నిందజేసిన నేమి?
నా దీనతను జూచి - నవ్వనేమి?
దూరభావములేక - తూలనాడిన నేమి?
ప్రీతిసేయక వంకc - బెట్టనేమి?
కక్కసంబులు పల్కి - వెక్కిరించిన నేమి?
తీవ్రకోపముచేత - దిట్టనేమి?
హెచ్చుమాటలచేత - నెమ్మలాడిననేమి?
చేరి దాపట గేలి - సేయనేమి?

తే॥ కల్పవృక్షమువలె నీవు - గల్గ నింకc
బ్రజల లక్ష్యంబు నాకేల - పద్మనాభ!
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ చిత్తశుద్ధిగ నీకు సేవజేసెదఁగాని
పుడమిలో జనుల మెప్పులకుఁగాదు
జన్మ పావనతకై స్మరణఁ జేసెదఁగాని
సపరివారిలోఁ బ్రతి ష్ఠలకు గాదు
ముక్తికోసము నే - మ్రొక్కి వేడెదఁగాని
దండిభాగ్యము నిమి త్తంబుగాదు
నిన్నుఁ బొగడు విద్య నేర్చితినేకాని
కు క్షి నిండె డు కూటి - కొఱకుఁగాదు

తే॥ పారమార్థికమునకు నేఁ - బాటుపడితిఁ
కీర్తికి నపేక్ష పడలేదు - కృష్ణవర్ణ !
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ శ్రవణ రంధ్రముల నీ - సత్కథల్ పాడంగ
లేశ మానందంబు - లేనివాఁడు
బుణ్యవంతులు నిన్నుఁ - బూజసేయఁగ జూచి
భావమం దుత్సాహ - పడనివాఁ డు
భక్తి వర్యులు నీ ప్రభా-వముల్ పొగడంగఁ
దత్పరత్వము లేక - తలఁగునాఁడు
తన చిత్తమందు నీ - ధ్యాన మెన్నఁడులేక
కాలమంతయు వృధా - గడుపువాఁడు

తే॥ వసుధలోనెల్ల వ్యర్థుఁడు - వాఁడెయగును
మఱియు జెడుగాక యెప్పుడు - మమతనొంది
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ గౌతమీ స్నానాన గడతేరుదామంటె
మొనసి చన్నీళ్ళలో మునగలేదు
తీర్థయాత్రలచేఁ గృ తార్థుఁ డౌదామంటె
బడలి నేమంబు నే నడుపలేను
దానధర్మములఁ సద్గతిని జెందుదమంటె
ఘనముగా నావద్ద ధనములేదు
తపమాచరించి సా ర్థకత నొందుదమంటె
నిమిషమైన మనసు నిలుపలేను

తే॥ కష్టములకోర్వ నాచేతఁ - కాదు, నిన్ను
స్మరన చేసెద నా యధా - శక్తికొలఁది
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ అర్థినాంధ్రకు నీక - హాని చేయుటకంటె
దెంపుతో వసనాభి - దినుటమేలు
ఆడుబిడ్డల సొమ్ము - నపహరించుటకంటె
బండఁ గట్టుక నూతఁ - బడుటమేలు
ప రుల కాంతలబట్టి - బల్మిఁ గూడుటకంటె
బడబాగ్ని కీలలఁ - బడుటమేలు
బ్రతుకఁజాలక దొంగ - పనులు చేయుటకంటె
కొంగుతో ముష్టెత్తు - కొనుటమేలు

తే॥ జలజదళనేత్ర నీ భక్త - జనులతోడ
జగడమాడెడుపని కంటెను - చావు మేలు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ గార్ధభంబున కేల - కస్తూరి తిలకంబు
మర్కటంబున కేల - మలయజంబు
శార్దూలమున కేల - శర్కరాపూపంబు
సూకరంబున కేల - చూతఫలము
మార్జాలమున కేల - మల్లెపువ్వుల బంతి
గుడ్లగూబకు నేల - కుండలములు
మహిషంబున కేల - నిర్మల వస్త్రముల్
బక సంతతికి నేల - పంజరంబు

తే॥ ద్రోహచింతన జేసెడు - దుర్జనులకు
మధురమైనట్టి నీనామ - మంత్రమేల
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ పసరంబు పంజైనఁ - బసులఁ గాపరితప్పు
ప్రజలు దుర్జనులైన - ప్రభుని తప్పు
భార్య గయ్యాళైనఁ - బ్రాణనాథుని తప్పు
తనయుండు దుడుకైన - తండ్రి తప్పు
సైన్యంబు చెదిరిన - సైన్యనాథుని తప్పు
కూఁతురు చెడుగైన - మాత తప్పు
అశ్వంబు చెడుగైన - నారోహకుని తప్పు
హస్తిదుష్టైన - హస్తిపకుని తప్పు

తే॥ ఇట్టితప్పు లెఱుంగక - యిచ్చవచ్చి
నటుల మెలఁగుదు రిప్పుడీ- యవని జనులు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కోతికి జలతారు కుళ్ళాయి యేటికి?
విరజాజి పూదండ విధవ కేల?
ముక్కిడి తొత్తుకు ముత్తెంపు నత్తేల?
అద్దమేటికి జా త్యంధునకును?
మాచకమ్మకు నేల మౌక్తిక హారముల్?
క్రూరచిత్తునకు స ద్గోష్ఠులేల
అంకుఁబోతుకు నేల రమ్యంపు నిష్ఠలు
వాని యేటికి దుష్ట వర్తనునకుఁ

తే॥ మాటనిలకడ సుంకరి మోటు కేల?
చెవిటివానికి సత్కథా శ్రవణమేల?
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ మాన్యంబు లీయ సమర్థుఁ డొక్కఁడు లేఁడు
మాన్యముల్ చెఱుప స మర్థులంత
యెండిన యూళ్ళగోఁ డెరిఁగింపఁ డెవ్వడు
పండిన యూళ్ళకుఁ బ్రభువులం త
యితఁడు పేద యటంచు నెఱిగింపడెవ్వడు
గలవారి సిరులెన్న గలరు చాలఁ
దన యాలి చేష్టల – దప్పెన్నఁ డెవ్వడు
పెఱకాంత తప్పెన్న ఁ బెద్దలంత

తే॥ యిట్టి దుష్టుల కధికార – మిచ్చినట్టి
ప్రభువు తప్పులంచును మరి – బలుకవలెను
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ తల్లి గర్భమునుండి ధనము తేఁ డెవ్వఁడు
వెళ్ళిపోయెడివాడు వెంటరాదు
లక్షాధికారైన లవణ మన్నమె కాని
మెఱుఁగు బంగారంబు మ్రింగబోఁడు
విత్తమార్జనఁజేసి విఱ్ఱవీఁగుటె కాని
కూడబెట్టిన సొమ్ము కుడువబోఁడు
పొందుగా మఱుగైన భూమిలోపలఁబెట్టి
దానధర్మము లేక - దాఁచి దాఁచి

తే॥ తుదకు దొంగల కిత్తురో దొరల కవునొ
తేనె జుంటీగ లియ్యరు తెరువరులకు !
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ లోకమం దెవడైన లోభిమానవుఁడున్న
భిక్ష మర్థికి జేతఁ బెట్టలేదు
తాను బెట్టకయున్న దగవు పుట్టదు గాని
యొరులు పెట్టఁగ జూచి యోర్వలేఁడు
దాతదగ్గఱఁ జేరి తన ముల్లె చెడునట్లు
జిహ్వతోఁ జాడీలు చెప్పుచుండు
ఫలము విఘ్నంబైన బలు సంతసమునందు
మేలు కల్గినఁ జాల మిణుఁకు చుండు

తే॥ శ్రీరమానాథఁ యిటువంటి క్రూరునకును
భిక్షకుల శత్రువని పేరు పెట్టవచ్చు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ తనువులోఁ బ్రాణముల్ తరలి పోయెడివేళ
నీ స్వరూపమును ధ్యా నించు నతఁడు
నిమిషమాత్రములోన నిన్ను జేరును కా ని,
యముని చేతికి జిక్కి శ్రమలబడఁడు
పరమసంతోషాన భజనఁ చేసెడివాని
పుణ్య మేమనవచ్చు భోగిశయన!
మోక్షము నీ దాస ముఖ్యుల కగుఁగాని
నరక మెక్కడిదయ్య నళిన నేత్ర !

తే॥ కమలనాభ ! నీ మహిమ గానలేని
తుచ్ఛులకు ముక్తి దొరకుట దు ర్ల భంబు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ నీలమేఘశ్యామ! – నీవె తండ్రిని మాకు
కమలవాసిని మమ్ము గన్నతల్లి
నీభక్తుపరులంత నిజమైన బాంధవుల్
నీ కటాక్షము మా క నేక ధనము
నీ కీర్తనల్ మాకు లోక ప్రపంచంబు
నీ సహాయము మాకు నిత్యసుఖము
నీ మంత్రమే మాకు నిష్కళంకపు విద్య
నీపద ధ్యానంబు నిత్య జపము

తే॥ తోయజాతాక్ష! నీపాద తులసిదళము
రోగముల కౌషధము బ్రహ్మ రుద్ర వినుత
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ బ్రతికినన్నాళ్ళు నీ భజన తప్పనుగాని
మ రణకాలమునందు మఱతునేమొ!
ఆవేళ యమదూత లాగ్రహంబున వచ్చి
ప్రాణముల్ పెకలించి పట్టునపుడు
కఫవాత పైత్యముల్ గప్ప గాఁ భ్రమచేత
గంప ముద్భవమ ంది కష్టపడుచు
నా జిహ్వతో నిన్ను నారాయణా యంచు
బిలుతునో, శ్రమచేతఁ – బిలువలనో!

తే॥ నాఁటికిప్పుడె చేసెద నామ భజన
తలఁచెదను జెవి వినవయ్య – ధైర్యముగను
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ పాంచభౌతికము దు ర్భరమైన కాయం బి
దెప్పుడో విడచుట యెఱుక లేదు
శత వర్షములదాఁక మితముఁ జెప్పిరి గాని
నమ్మరా దా మాట నెమ్మనమున
బాల్యమందో, మంచి ప్రాయమందో, లేక,
ముదిమియందో లేక ముసలియందొ,
యూరనో, యడవినో యుదక మద్యమునో
యెప్పుడో విడుచుట యే క్షణంబొ

తే॥ మరణమే నిశ్చయము బుద్ధి మంతుఁడైన
దేహమున్నంతలో మిమ్ముఁ దెలియవలయు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ తల్లిదండ్రులు భార్య తనయు లాప్తులు బావ
మఱదులన్నలు మేన మామగారు
ఘనముగా బంధువుల్ గ ల్గి నప్పటికైన
దాను దర్లగ వెంటఁ దగిలి రారు
యముని దూతలు ప్రాణ మపహరించుక పోఁగ
మమతతోఁ బోరాడి మాన్పలేరు
బలగ మందఱు దుఃఖ పడుట మాత్రమే కాని
యించుక నాయుష్య మియ్యలేరు

తే॥ చుట్టములమీఁది భ్రమదీసి చూర జెక్కి
సంతతము మిమ్ము నమ్ముట సార్థకంబు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ ఇభరాజవరద! ని న్నెంత పిల్చినఁగాని
మాఱు పల్క వ దేమి మౌని తనము?
మునిజనార్చిత! నిన్ను మ్రొక్కి వేఁడినఁగాని
కనులఁ జూడవ దేమి - గడుసుదనమొ?
చాలా దైన్యమునొంది చాటుజొచ్చినఁగాని
భాగ్యమియ్య వదేమి ప్రౌఢతనమొ?
స్థిరముగా నీ పాదసేవఁ - జేసెదనన్న
దొరకఁజాల వదేమి - ధూర్తతనము?

తే॥ మోక్షదాయక! ఇటువంటి మూర్ఖజనుని
కష్టపెట్టిన నీకేమి - కడుపునిండు?
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నీ మీద కీర్తనల్ నిత్యగానముఁ జేసి
రమ్యమొందింప నా రదుఁడఁగాను
సావధానముగ నీ చరణపంకజ సేవ
సలిపి మెప్పింపంగ శబరిఁగాను
బాల్యమప్పటినుండి భక్తి నీయందున
గలగగ బ్రహ్లాద ఘనుఁడగాను
ఘనముగా నీమీఁద గ్రంథముల్ గల్పించి
వినుతి సేయను వ్యాస మునినిగాను

తే॥ సాధుఁవును, మూర్ఖమతి, మను ష్యాధముఁడను,
హీనుడను సుమ్మి నీవు నన్నేలు కొనుము!
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ అతిశయంబు గఁ గ ల్ల లాడనేర్చితిఁ గాని
పాటిగా సత్యముల్ పలికి యెరుగ
సత్కార్య విఘ్నముల్ సలుప నేర్చితిఁ గాని
యిష్ట మొందగ నిర్వహింప నేర
ఒకరి సొమ్ముకు దోసి లొగ్గ నేర్చితిఁ గాని
చెలువుగా ధర్మంబు సేయనేర
ధనము లియ్యంగ వ ద్దనగ నేర్చితిఁ గాని
శీఘ్రు మిచ్చెదునట్లు చెప్పనేరఁ

తే॥ పంకజాతాక్ష! నే నెంత పాతకుడను!
దప్పులన్నియు క్షమియింప దండ్రి నీవె
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ఉర్విలో నాయుష్య మున్న పర్యంతంబు
మాయాసంసారంబు మరగి నరుఁడు
సకల పాపములైన సంగ్రహించును గాని
నిన్ను జేరెడి యుక్తి నేర్వలేఁడు
తుదకు గాలునివద్ద దూత లిద్దఱు వచ్చి
గుంజుక చని వారు కొట్టుచుండ
హింస కోర్వఁగ లేక యేడ్చి గంతులు వైచి
దిక్కు లేదని నాల్గు దిశలు జూడఁ

తే॥ తన్ను విడిపింప వచ్చెడి ధన్యుడేడి!
ముందె నీ దాసుఁడై యున్న ముక్తి కలుగు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ అధిక విద్యావంతు లప్రయోజకులైరి
పూర్ణశుంఠలు సభా పూజ్యులైరి
సత్యవంతులమాట జన విరోధంబాయె
వదరుబోతులమాట – వాసికెక్కె
ధర్మవాసనపరుల్ దారిద్ర్య మొందిరి
పరమ లోభులు ధన ప్రాప్తులైరి
పుణ్యదంపతులు రోగ భూత పీడితులైరి
దుష్టమానవులు వర్ధిష్ణులైరి

తే॥ పక్షివాహన! మావంటి భిక్షకులకు
శక్తిలేదాయె, నిఁక నీవె చాటు మాకు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ అవనిలోఁగల యాత్ర లన్ని చేయగవచ్చు
ముఖ్యుడై నదులందు మునుఁగవచ్చు
ముక్కు పట్టుక సంధ్య మొనసి వార్వగవచ్చు
దిన్నఁగా జపమాల ద్రిప్పవచ్చు
వేదాల కర్థంబు విఱిచి చెప్పఁగవచ్చు
శ్రేష్ట యాగములెల్ల జేయవచ్చు
ధనము లక్షలు కోట్లు దానమీ య ఁగవచ్చు
నైష్టి కాచారముల్ నడుపవచ్చు

తే॥ జిత్త మన్యస్థలంబునఁ జేరకుండ
నీ పదాంభోజములయందు - నిలుపరాదు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ భుజబలంబునఁ బెద్ద పులులఁ జంపంగవచ్చు
పాము కంఠముఁ చేత బట్టవచ్చు
బ్రహ్మరాక్షస కోట్ల బాఱఁద్రోలఁగ వచ్చు
మనుజుల రోగముల్ మాన్పవచ్చు
జిహ్వ కిష్టముగాని చేదు మ్రింగగవచ్చు
పదునుఖడ్గముచేత నదుమవచ్చుఁ
గష్ట మొందుచు ముండ్ల కంపలోఁ జొరవచ్చుఁ
దిట్టుబోతుల నోళ్లు కట్టవచ్చుఁ

తే॥ పుడమిలో దుష్టులకు జ్ఞాన బోధ తెలిపి
సజ్జనులఁ జేయలేఁ డెంత చతురుఁడైన
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కర్ణయుగ్మమున నీ కథలు సోకినఁజాలు
పెద్ద పోగుల జోళ్ళు పెట్టినట్లు
చేతు లెత్తుచుఁ బూజ చేయఁగల్గినఁ జాలు
దొరయగా కడియాలు - దొడిగినట్లు
మొనసి మస్తకముతో మ్రొక్కఁగల్గినఁ జాలు
జెలువమైన తురాయి - జెక్కినట్లు
స్వరము నొవ్వంగ నీ స్మరణ గల్గినఁ జాలు
వింతగా గంఠీలు వేసినట్లు

తే॥ పూని నినుఁ గొల్చుటే సర్వ భూషణంబు
లితర భూషణముల నిచ్చ గింపనేల?
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ భువనరక్షక! నిన్నుఁ బొగడ నేరని నోరు
బ్రజ కగోచరమైన పాడుబొంద
సురవ రార్చిత! నిన్నుఁ జూడ గోరని కనుల్
జలములోపల నెల్లి సరపుగుండ్లు
శ్రీరమాధిప! నీకు సేవఁ జేయని మేను
కూలి కమ్ముడువోని కొలిమితిత్తి
వేడ్కతో నీకథల్ వినని కర్ణంబులు
గఠిన శిలాదుల గలుగు తొ లు లు

తే॥ పద్మలోచన నీమీఁద భక్తిలేని
మానవుఁడు రెండుపాదాల మహిషమయ్య
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ అతివిద్య నేర్చుట యన్న వస్త్రములకే
పశుల నార్జించుట పా డి కొఱకె
సతిని బెండ్లాడుట సంసార సుఖముకే
సుతులఁ బోషించుటఁ గతులకొఱకె
సైన్యముల్ గూర్చుట శత్రు భయంబుకే
సామునేర్చుటెల్ల చావు కొఱకె
దానమిచ్చుట ముం దటి సంచితమునకె
ఘనముగా జదుపుటల్ కడుపు కొఱకె

తే॥ యితర కామంబుఁ గోరక సతతముగను
భక్తి నీయందు నిలుపుట ముక్తికొఱకె
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ ధరణిలో వేయేండ్లు తనువు నిల్వఁగబోదు
ధనమెప్పటికి శాశ్వతంబు గాదు
దారాసుతాదులు తనవెంట రాలేరు
భృత్యులు మృతిని త ప్పింపలేరు
బంధుజాలము తన్ను బ్రతికించుకో లేరు
బలపరాక్రమమేమి పనికిరాదు
ఘనమైన సకల భా గ్యము లె ంతఁ గల్గియు
గోచి మాత్రంబైనఁ గొంచుఁబోఁడు

తే॥ వెఱ్ఱికుక్కల భ్రమలన్ని విడిచి నిన్ను
భజన జేసెడి వారికిఁ బరమ సుఖము
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నరసింహ నాకు దు ర్గుణములే మెండాయె
సుగుణ మొక్కటిలేదుఁ జూడఁజనిన
అన్య కాంతలమీఁద యాశ మానఁగ లేను
బరుల క్షేమము జూచి యోర్వలేను
ఇటువంటి దుర్బుద్ధు లిన్ని నాకున్నవి
నేనుఁ జేసెడి వన్ని నీచకృతులు
నావంటి పాపిష్టి నరుని భూలోకాన
బుట్ట జేసితి వేల భోగిశయన

తే॥ అబ్జదళనేత్ర ! నాతండ్రి-వైన ఫ ల ము
నేరములు గాచి రక్షింప నీవె దిక్కు
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ ధీరతఁ బరుల నిందింప నేర్చితిఁగాని
తిన్నగా నిను బ్రస్తు తింపనైతి
పొరుగు కామినులందు బుద్ధి నిల్పితిఁగాని
నిన్ను సంతతము ధ్యానింపనైతి
పోరికి ముచ్చటనైన మురిసి వింటిని గాని
యెంచి నీకథ లాల కించ నైతి
కౌతుకంబున బాత కము గడించితిఁ గాని
హెచ్చు పుణ్యము సంగ్ర-హింప నైతి.

తే॥ అవనిలో నేను జన్మించి నందుకేమి
సార్థకము గానరాదాయె స్వల్పమైన
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ అంత్యకాలమునందు నాయాసమున నిన్ను
తలతునో తలంపనో తలంతు నిపుడె!
నరసింహ! నరసింహ! నరసింహ! లక్ష్మీశ!
దాన వాంతక! కోట భానుతేజ!
గోవింద! గోవింద! గోవింద! సర్వేశ!
పన్నగాధిపశాయి! పద్మనాభ!
మధువైరి మధు వైరి! మధు వైరి ! లోకేశ!
నీలమేఘ శరీర! నిగమ వినుత

తే॥ ఈవిధంబున నీనామ మిష్టముగను
భజన చేయుచునుందు నా భావమందు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ ఆయురారోగ్య పు త్రార్థ సంపదలన్ని
గలుగఁ జేసెడి కార్య కర్త నీవె
చదువు లెస్సగ నేర్పి సభలో గరిష్ఠాది
కార మొందించెడి ఘనుఁడ నీవె
నడక మంచిది పెట్టి నరులు మెచ్చెడునట్టి
పేరు రప్పించెడి పెద్ద నీవె
బలు వై న వైరాగ్య భక్తి జ్ఞానములిచ్చి
ముక్తిఁ బొందించెడి మూర్తి నీవె

తే॥ అవనిలో మానవుల కన్ని యాసలిచ్చి
వృద్ధులను జేసి తెలిపెడి వాఁడ నీవె
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కాయ మెంత భయానc గాపాడినను గాని
ధాత్రిలో నదిచూడ దక్కబోcదు
ఏవేళ నేరోగ మేమరించునొ ? సత్త్వ
మొందcగ జేయ మే చందమునను
జౌషధంబులు మంచి వనుభవించినc గాని
కర్మక్షీణం బైనc గాని విడదు
కోటివైద్యులు గుంపు గూడివచ్చినc గాని
మరణ మయ్యెడు వ్యాధి - మాన్పలేరు

తే॥ జీవుని ప్రయాణ కాలంబు సిద్ధమైన
నిలుచునా దేహ మిం దొక్క నిమిషమైన ?
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ జందె మింపుగవేసి సంధ్యవార్చిన నేమి
బ్రహ్మమందక కాcడు బ్రాహ్మణుండు
తిరుమణి శ్రీచూర్ణ గురురేఖ లిడినను
విష్ణు నొందక కాcడు వైష్ణ వుండు
బూదిని నుదుటను బూసుకొనిన నేమి
శంభు నొందక కాcడు శై వ జ నుడు
కాషాయ వస్త్రాలు క ట్టి కప్పిన నేమి
యాస పోవక కాcడు యతివరుండు

తే॥ ఇట్టి లౌకిక వేషాలు గట్టుకొనిన
గురుని జెందక సన్ముక్తి దొరకcబోదు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

## నరసింహ శతకము



సీ॥ నరసింహ నిన్ను నే నమ్మినందుకు చాల
నెవరు నాయం దుంచు నెమ్మనమున
నన్ని వస్తువులు ని న్నడిగి వేసటపుట్టె
నికనైనఁ నను గటా క్షింపవయ్య
సంతసంబున నన్ను స్వర్గమందే యుంచు
భూమియందే యుంచు , భోగిశయ!
నయముగా వైకుంఠ నగరమందే యుంచు
నరకమందే యుంచు నళిన నాభ!

తే॥ ఎచట నన్నుంచిననుగాని యెపుడు నిన్ను
మఱచిపోకుండ నీ నామ స్మరణ నొసఁగు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ దేహ మున్న వఱకు మోహ సాగరమందు
మునుగుచుందురు శుద్ధ మూఢ జనులు
సలలి తైశ్వర్యముల్ శాశ్వతం బనుకొని
షడ్భ్రమలను మానఁ జాల రెవరు
సర్వకాలము మాయ సంసార బద్ధులై
గురుని కారుణ్యంబు గోరుకొనరు
జ్ఞాన భక్తి విరక్తు లైన పెద్దలఁ జూచి
నిందఁ చేయక తాము నిలువలేరు

తే॥ మత్తులై నట్టి దుర్జాతి మనుజులెల్ల
నిన్ను గనలేరు మొదటికే నీరజాక్ష
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ఇలలోన నే జన్మ మెత్తినప్పటి నుండి
పలుగడించితిని నయ్య పాతకములు
తెలిసి జేసితిఁ గొన్ని తెలియఁజాలక చేసి
బాధ నొందితినయ్య పద్మనాభ
అనుభవించెడు నప్పు డతి ప్రయాసంబంచుఁ
బ్రజలు జెప్పగ జాల భయము కలిగె
ఎగిరిపోవుటకునై ఏ యుపాయంబైనఁ
జేసి చూతమటన్న జేతకాదు

తే॥ సూర్య శశినేత్ర! నీచాటు జొచ్చినాఁడ
గలుషములు ద్రుంచి నన్నేలు కష్టమనక
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ తాపసార్చిత! నేను పాపకర్ముఁడ నంచు
నాకు వంకలు బెట్టఁ బోకు సుమ్మి
నాఁటికి శిక్షలు నన్ను జేయుటకంటె
నేఁడు సేయుము నీవు నేస్తమనక
అతి భయంకరులైన యమదూతలకు నన్ను
నొప్పగింపకు మయ్య యురగశయన!
నీ దాసులను బట్టి నీవు దండింపంగ
వద్దు వద్దన రెంత పెద్దలైన

తే॥ దండ్రివై నీవు పరపీడఁ దగులజేయ
వాసిగల పేరు కప కీర్తి వచ్చునయ్య!
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ధరణిలోపల నేను తల్లి గర్భమునందు
బుట్టినప్పటినుండి పుణ్యమెఱుఁగ
ఏకాదశీ వ్రతం బెన్న డుండఁగ లేదు
తీర్థ యాత్రలకైనఁ దిరుగ లేదు
పారమార్థికమైన పనులు సేయగలేదు
భిక్ష మొక్కనికైన బెట్టలేదు
జ్ఞానవంతులకైనఁ బూని మ్రొక్కగలేదు
ఇతర దానములైన నీయలేదు

తే॥ నళినదళనేత్ర! నిన్ను నే నమ్మినాను
జేరి రక్షింపవే నన్ను శీఘ్రముగను
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ అడవి పక్షుల కెవ్వఁ డాహార మిచ్చెను?
మృగజాతి కెవ్వఁడు మేతపెట్టె?
వనచరాదులకు భో జన మెవ్వడిప్పించెఁ?
చెట్ల కెవ్వఁడు నీరు చేఁదిపోసె?
స్త్రీలగర్భంబులన్ శిశుల నెవ్వఁడు పెంచె?
ఫణుల కెవ్వఁడు పోసెఁ బరగ విషము?
మధుపాళి కెవ్వండు మకరంద మొనరించె?
పశుల కెవ్వఁ డొసగె బచ్చిపూరి?

తే॥ జీవకోట్లను బోషింప నీవెకాని
వేఱె యొకదాత లేఁడయ్య వెదకిజూడ
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ దనుజారి! నావంటి దాసజాలము నీకు
కోటి సంఖ్యగలుగు కొదువలేదు
బంట్ల సందడివల్ల బహుపరాకై నన్ను
మఱచి పోకుము భాగ్య మహిమచేత
దండిగా భృత్యులు దగిలి నీ కుండంగ
బక్క బం టేపాటి పనికి వచ్చు?
నీవు మెచ్చెడి పనుల్ నేను చేయఁగలేక
యింత వృధాజన్మ మెత్తినాను

తే॥ భూజనులలోన నే నప్ర యోజకుఁడను
గనుక, నీ సత్కటాక్షంబు గలుగఁజేయు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ కమలలోచన! నన్ను గన్నతండ్రివి గాన
నిన్ను వేమఱుకుంటి నేను విడక
ఉదర పోషణకునై యొకరి నే నాశింప
నేర నా కన్నంబు నీవు నడుపు
పెట్టలే నంటివా పిన్న పెద్దలలోనఁ
దగవు కిప్పుడు దీయఁ దలచినాను
ధనము భారంబైనఁ దలకిరీటము లమ్ము
కుండలంబులు పైఁడి గొలుసులమ్ము

తే॥ కొసకు నీ శంఖచక్రముల్ కుదువబెట్టి
గ్రాసము నొసంగి పోషించు కపట ముడిగి
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కువలయశ్యామcᐟ! నీ కొలువు చేసిన నాకు
జీత మెందుకు ముట్ట జెప్ప వై తి ?
మంచిమాటలచేత గొంచె మియ్యగలేవు
కలహమౌ నికc జుమ్మి ఖండితముగ
నీవు సాధువుగాన నింత పర్యతంబు
జనువుచే నిన్నాళ్ళుc జరుపవల సె
నిక నే సహింప నీ విపుడు నన్నేమైన
శిక్ష జేసినc చేయు సిద్ధమైతి

తే॥ నేcడు కరునింప కుంటివా నిశ్చయముగ
తెగబడెదజూడు నీతోడ జగడమునకు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ హరి! నీకు బర్యంకమైన శేషుcడు చాలc
బవనము భక్షించి బ్రతుకుచుండు
ననువుగా నీకు వాహనమైన ఖగరాజు
గొప్ప పాముసు నోటc గొఱుకుచుండు
యదిగాక నీ భార్య యైన లక్ష్మీదేవి
దినము పేరంటంబు దిరుగుచుండు
నిన్ను భక్తులు పిల్చి నిత్యపూజలు చేసి
ప్రేమc పక్వాన్నముల్ బెట్టుచుంద్రు

తే॥ స్వస్థముగ నీకు గ్రాసము జరుగుచుండ
గాసు నీ చేతి దొకటైనc గాదు వ్యయము
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ పుండరీకాక్ష! నా రెండు కన్నుల నిండ
నిన్నుఁ జూచెడి భాగ్య మెన్నఁడయ్య!
వాసిగా నా మనోవాంఛ దీరెడు నట్లు
సొగసుగా నీరూపు జూపవయ్య
పాపకర్ముని కంట బడక పోవుద మంచు
బరుషమైన బ్రతిజ్ఞ పట్టినావ?
వసుధలోఁ బతిత పా వనుఁడ నీవంచు నేఁ
బుణ్యవంతుల నోటఁ బొగడ వింటి

తే॥ నేమిటికి విస్తరించె నీ కింత కీర్తి
ద్రోహినైనను నా కీవు దొరక రాదె?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ బలురోగములకు నీ పాదతీర్థమె కాని
వలదు మందులు నాకు వలదు వలదు
చెలిమి చేయుచు నీకు సేవ జేసెదగాని
నీ దాసకోటిలో నిలుపవయ్య
గ్రహ భయంబునకు జ క్రముఁ దలంచెదఁగాని
ఘోర రక్షలుకట్టఁ గోర న య్య ,
పాము కాటుకు నిన్ను భజనఁ జేసెదఁ గాని
దాని మంత్రము నేను దలఁపనయ్య

తే॥ దొరికితివి నాకు దండి వై ద్యుఁడవు నీవు
వేయి కష్టాలు వచ్చినా వెఱవనయ్య
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కూటికోసము నేc గొఱగాని జనులచే
బల గద్దరింపులు పడcగ వలసె
దారాసుత భ్రమ దగిలి యుండుట గదా
దేశ దేశములెల్ల దిరుగ వలసె
బె ను దరిద్రత పైన బె నcగి యుండు cగ cగదా
చేరి నీచులసేవ జేయ వలసె
నభిమానములు మది నంటి యుండుటc గదా
బరులc జూచిన భీతి పడగ వలసె

తే॥ నిటుల సంసార వారిధి నీcదలేక
వేయి విధముల నిన్నుc నే వేడుకొంటి
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ పచ్చి చర్మపుతిత్తి పసలేదు దేహంబు
లోపల నంతట రోయ రోత
నరములు శల్యముల్ నవరంధ్రముల రక్త
మాంసపు కండల మైలతిత్తి
బలువైన యెండల వ నల కోర్వ దెంతైన
తాళలే దాcకలి దాహములకు
సకల రోగములకు సంస్థానమై యుండు
నిలువ దస్థిరమైన నీటిబుగ్గ

తే॥ బొందిలోనుండు ప్రాణముల్ పోయినంతc
గాటికే గాని కొఱగాదు గవ్వ కై న
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ సాధు సజ్జనులతో జగడ మాడినఁ కీడు
కవులతో వైరంబుఁ గాంచ గీఁడు
పరమ దీనులఁ జిక్కఁ బట్టి కొట్టినఁ గీడు
భిక్షకులను దుఃఖ పెట్టఁ గీడు
నిరుపేదలను జూచి నింద జేసినఁ గీడు
పుణ్యవంతులఁ దిట్ట బొసఁగు గీడు
సద్భక్తులను దిర స్కారమాడినఁ గీడు
గురుని ద్రవ్యము – దోఁచుకొనినఁ గీడు

తే॥ దుష్టకార్యములొనరించు దుర్జనులకు
ఘనతరంబైన నరకంబు గట్టిముల్లె
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ పరుల ద్రవ్యము మీఁద భ్రాంతి నొందినవాఁడు
పరకాంతల కపేక్ష పడెడివాడు
అర్థుల విత్తంబు లపహరించెడివాడు
దానమియ్యంగ వద్దనెడు వాడు
సభలలోపల నిల్చి చాడి చెప్పెడువాఁడు
పక్షపు సాక్ష్యంబు పలుకువాఁడు
విష్ణుదాసులఁజూచి వెక్కిరించెడివాఁడు
ధర్మసాధుల దిట్ట దలచువాడు

తే॥ ప్రజల జంతుల హింసించు – పాతకుండు
కాలకింకర గదలచేఁ – గష్ట మొందు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహా శతకము



సీ॥ నరసింహా! నాతండ్రి - నన్నేలు నన్నేలు
కామితార్థము లిచ్చి కావు కావు.
దైత్యసంహార! చాల దయయుంచు దయయుంచు
దీనపోషక! నీవె దిక్కు దిక్కు,
రత్న భూషిత వక్ష! రక్షించు రక్షించు
భువన రక్షక! నన్ను బ్రోవు బ్రోవు,
మారకోటి స్వరూప! మన్నించు మన్నించు
పద్మలోచన! చేయి బ ట్టు పట్టు.

తే॥ సురవినుత! నేను నీచాటు జొచ్చినాను
నా మొఱాలించి కడతేర్చు నాగశయన!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నీ భక్తులను కండ్ల నిండఁ జూచిన రెండు
చేతుల జోహారు సేయువాఁడు
నేర్పుతో నెవరైన నీ కథల్ చెప్పంగ
వినయ మందుచుఁ జాల వినెడివాడు
తన గృహంబునకు నీ దాసులు రాఁజూచి
పీటపైఁ గూర్చుండఁ బెట్టువాడు
నీ సేవకుల జాతి నీతు లెన్నక చాల
దాసోహ మని చేరఁ దలఁచువాడు

తే॥ పరమ భక్తుండు ధన్యుండు భానుతేజ!
వానిఁ గనుగొన్న పుణ్యంబు వసుధలోన
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ పంజరంబున గాకిఁ బట్టి యుంచిన లెస్స
పలుకునే వింతైన జిలుక వలెను
గార్దభంబును దెచ్చి కళ్లెమింపుగ వేయఁ
దిరుగునే గుఱ్ఱంబు పీరుగాను
ఎను బోతు నొగి మావ టీఁడు శిక్షించిన
నడచునే మదవార ణంబు వలెను
పెద్ద పిట్టకు మేతఁబెట్టి పెంచినఁ గ్రొవ్వి
సాగునే వేఁటాడు డేగవలెను

తే॥ కులజనులను దెచ్చి నీ సేవ కొఱకుఁ బెట్ట
వాంఛతోఁ జేతురే భక్త వరుల వలెను
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నిగమాది శాస్త్రముల్ – నేర్చిన ద్విజుడైన
యజ్ఞక ర్తగు సోమ యాజియైన,
ధరణిలోపలఁ బ్రభా తస్నాన పరుఁడైన ,
నిత్యసత్కర్మాది నిరతుఁడైన
నుపవాస నియమంబు నొందు సజ్జనుఁడైన
గాని వస్త్రముఁ గట్టు ఘనుఁడునైన
దండి షోడశ మహా దాన పరుండైన
సకల యాత్రలు సల్పు – సరసుడైన

తే॥ గర్మమునఁ గష్టపడి నిన్నుఁ గానకున్న
మోక్షసామ్రాజ్య మొందఁడు మోహనాంగ!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ పక్షివాహన! నేనుc బ్రతికినన్ని దినాలు
కొండెగాండ్రను గూడి కుమతినైతి
అన్న వస్త్రములిచ్చి ఆదరింపుము నన్ను
కన్న తండ్రివి నీవె కమలనాభ !
మరణమయ్యెడినాcడు మమతతో నీయొద్ద
బంట్ల దోలుము ముందు బ్రహ్మజనక!
ఇనజ భటావళి ఈడిచి కొనిపోక
కరుణతో నాయొద్ద గావలుంచు

తే॥ కొసకు నీ సన్నిధికిc బిల్చు కొనియు, నీకు
సేవకునిc జేసికొనవయ్య శేషశయన!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నీకు దాసుcడ నంటి నిన్ను నమ్మికయుంటి
గాన నాపై నేడుc కరుణcజూడు
దోసి లొగ్గితి నీకు ద్రోహ మెన్నcగబోకు
పద్మలోచన నేను పరుcడcగాను
భక్తి నీపై నుంచి భజన జేసెదcగాని
పరుల వేcడను సుమ్మి వరములిమ్ము
దండి దాతవు నీవు తడవు చేయక గావు
ఘోర పాతక రాశి గొట్టివైచి

తే॥ శీఘ్రముగc గోర్కె లీడేర్చి చింత దీర్చు
నిరతముగ నన్నుc బోషించు నెనరునుంచు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ విద్యనేర్చితి నంచు విఱ్ఱవీగఁగ లేదు
భాగ్యవంతుఁడ నంచు బలుక లేదు
ద్రవ్యవంతుఁడ నంచు దఱుచు నిక్కఁగ లేదు
ని రత దానములైన నెఱప లేదు
పుత్రవంతుడనంచుఁ బొగడుచుండగా లేదు
భృత్యవంతుఁడ నంచు బెగడ లేదు
శౌర్యవంతుఁడ నంచు సంతసింపగలేదు
కార్యవంతుఁడ నంచు గడపలేదు

తే॥ నలుగురికి మెప్పుగానైన నడువలేదు
నళినదళనేత్ర ! నిన్ను నే నమ్మినాను
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ అతి లోభులను భిక్ష మడుగబోవు ట రోఁత
తనద్రవ్య మొకరింట దాఁచ రోఁత
గుణహీనుఁడగువాని కొలువుఁ గొల్చుట రోఁత
యొరుల పంచలక్రింద నుండ రోఁత
భాగ్యవంతులతోఁడ బంతమాడుట రోఁత
గుఱిలేని బంధులఁ గూడ రోత
ఆదాయములు లేక అప్పుదీయుట రోఁత
జార చోరులఁ గూడ చనుట రోఁత

తే॥ ఆదిలక్ష్మీశ! నీ బంటు నయితినయ్య
యింక వెడబాపు జన్మంబి దెన్నరోఁత
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ వెఱ్ఱివానికి నేల వేదాక్షరంబులు
మోటువానికి మంచి పాటలేల
పశుల కాపరికేల పరతత్వ బోధలు
విటకాని కేలనో విష్ణుకథలు
వదరు శుంఠలకేల వ్రాఁత పుస్తకములు
తిరుగుఁ ద్రిమ్మరి కేల దేవపూజ
ద్రవ్యలోభికినేల దాతృత్వ గుణములు
దొంగబంటుకు మంచి సంగ తేల

తే॥ క్రూరజనులకు నీమీఁద గోరి కేల
ద్రోహి పాపాత్మునకు దయా దుఃఖమేల
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నాతండ్రి! నాదాత! నాయిష్టదైవమా!
నన్ను మన్ననసేయు నారసింహ!
దయయుంచు నామీఁద తప్పులన్ని క్షమించు
నిగమ గోచర నాకు నీవె దిక్కు
నే దురాత్ముడనంచు నీ మనంబునఁ గోప
గింపఁబోకుము స్వామి యించుకైన
ముక్తిదాయక నీకు మ్రొక్కినందుకు నన్ను
గరుణించి రక్షించు – కమలనాభ!

తే॥ దండిదొరవంచు నీవెంటఁ దగిలినాను
నేఁడు ప్రత్యక్షమై నన్ను నిర్వహింపు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహా శతకము



సీ॥ వేమారు నీకథల్ వినుచు నుండెడివాఁడు
పరుల ముచ్చటమీఁద భ్రాంతిపడఁడు
ఆగణితంబు నిన్ను బొగడ నేర్చినవాఁడు
చెడ్డమాటను నోట జెప్పఁబోడు
ఆసక్తిచేత ని న్ననుసరించెడివాఁడు
ధనమ దాంధుల వెంటఁ దగులఁబోడు
సంతసంబున నిన్ను స్మరణఁ జేసెడివాఁడు
చెలఁగి నీచులపేరు దలఁప బోఁడు

తే॥ నిన్ను నమ్మిన భక్తుండు నిశ్చయముగ
గోరి, చిల్లర దైవముల గొల్వబోఁడు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నే నెంత వేఁడిన నీ కేల దయరాదుఁ
పలుమాఱు పిలిచినఁ బలుక నేమి?
పలికిన నీకున్న పద వేమి బోవును
మోమైనఁ బొడచూపఁ వేమి నాకు?
శరణఁ జొచ్చిన వాని సవరింపవలెఁగాక
పరిహరించుట నీకు బిరుదు గాదు
నీ దాసులను నీవు నిర్వహింపకయున్న
బరు లెవ్వరగుదురు పంకజాక్ష?

తే॥ దాత, దైవంబు, తల్లియు దండ్రి నీవె
నమ్మియున్నాను నీపాద నళినములను
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ|| వేదముల్ చదివెడు విప్రవర్యుండైన,
రణము సాధించెడు రాజులైన
వర్తకకృషికుఁడౌ వైశ్యముఖ్యుండైన,
బరిచరించెడి శూద్ర వర్యుఁడైన,
మెచ్చు ఖడ్గముఁ బట్టి మెఱయు మ్లేచ్ఛుండైన,
ప్రజల క క్క ఱపదు రజకుఁడైన,
చర్మ మమ్మెడి హీన చండాల పరుఁడైన
నీ మహీతలమందు నెవ్వఁడైన

తే|| నిన్ను గొనియాడుచుండెనా నిశ్చయముగ
వాఁడు మోక్షాధికారి యీ వసుధలోన
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ|| సకల విద్యలు నేర్చి సభ జయింపఁగ వచ్చు
శూరుఁడై రణమందు బోరవచ్చు
రాజరాజై పుట్టి రాజ్యమేలగవచ్చు
హేమ గోదానంబు లియ్యవచ్చు
గగనమందున్న చు క్కల నెంచఁగావచ్చు
జీవరాసుల పేర్లు జెప్పవచ్చు
సాష్టాంగ యోగము లభ్యసింపగ వచ్చు
గఠినమౌ రాల భ్రమిం గంగవచ్చు

తే|| దామరసగర్భ హర పురం దరులకైన
నిన్ను వర్ణింపఁ దరమౌనె నీరజాక్ష!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నరసింహ నీవంటి దొరను సంపాదించి
కుమతి మానవుల నేఁ గొల్వఁజాల
నెక్కు డైశ్వర్యంబు బియ్యకున్నను మానె
బొట్టుకుమాత్రము పోయరాదె
ఘనముగా దిది నీకు గరుణను బోషింప
గష్టమెంతటి స్వల్ప కార్యమయ్య
పెట్టబోవక యేల భిక్షమెత్తించెదు
నన్ను బీదను జేసి నా విదేమి?

తే॥ విమల కమలాక్ష! నేనిట్లు శ్రమపడంగఁ
గన్నులకు బందువై నీకు గానబడునె?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ వనరుహ నాభ నీ వంకఁ జేరితి నేను
గట్టిగా ననుఁ గావు కావు మనుచు
వచ్చినందుకు వేగ వరములియ్యక కాని
లేవఁబోయిన నిన్ను లేవనియ్య
కూర్చుండఁబెట్టి నీ కొంగు గట్టిగ బట్టి
పుచ్చుకొందును జూడు భోగిశయన
యీవేళ నీకడ్డ మెవరువచ్చినగాని
వారికైనను లొంగి వణక బోను

తే॥ కోపగాఁడను నీవు నా గుణము తెలిసి
యిప్పుడే నన్ను రక్షించి యేలుకొమ్ము
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ ప్రహ్లాదుం డేపాటి పైడి కానుక లిచ్చె?
మదగజం బెన్నిచ్చె మౌక్తికములు
నారదం డెన్నిచ్చె నగలు రత్నంబుల
హల్య నీకే యగ్ర హారమిచ్చె
ఉడుత నీకేపాటి యూడిగంబులు చేసె
ఘన విభీషణు డేమి కట్న మిచ్చె?
బంచపాండవులేమి లంచమిచ్చిరి నీకు?
ద్రౌపది నీకెంత ద్రవ్యమిచ్చె?

తే॥ నీకు వీరంద రయినట్లు నేనుగాన?
యెందుకని నన్ను రక్షింప విందువదన?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ వాంఛతో బలిచక్రవర్తి దగ్గరం జేరి
భిక్ష మెత్తితి వేల బిడియపడక
అడవిలో శబరి తీ యని ఫలా లందియ్య
జేతు లొగ్గితి వేల సిగ్గుపడ క!
వేడ్కతో వేవేగ విదురినింటికి నేగి
విందు గొంటి వదేమి వెలితిపడక!
నటుకు లల్పము కుచేలుండు – గడించుకు దేగ
బొక్క సాగితివేల లెక్కగొనక!

తే॥ భక్తులకు నీవు పెట్టుట భావ్యమౌను
వారి కాశించితివి తిండివాండ వగుచు!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ స్తంభమం దుదయించి దానవేంద్రుని ద్రుంచి
కరుణతో ప్రహ్లాదు గాచినావు
మకరిచేఁ జిక్కి సామజము దుఃఖింపంగ
గృప యుంచి వేగ రక్షించినావు
శరణంచు నా విభీ-షణుడు నీ చాటుకు
వచ్చినప్పుడె లంక నిచ్చినావు
ఆకుచేలుఁడు చారె డటుకు లర్పించిన
బహు సంపదల నిచ్చి బంపినావు

తే॥ వారివలె నన్ను బోషింప వశము గాదె
ఇంత వలపక్ష మేల శ్రీ కాంత నీకు!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ వ్యాసుఁ డే కులమందు వాసిగా జన్మించె?
విదురుఁ డేకులమందు వృద్ధిబొం దె?
కర్ణుఁ డేకులమందు ఘనముగా వర్ధిల్లె?
నా వశిష్ఠు డెందు నవతరించె?
నింపుగా వాల్మీకి యేకులంబున బుట్టె
గుహుఁడను పుణ్యుఁడే కులమువాఁడు?
శ్రీశుకుం డెచ్చట జెలఁగి జన్మించెను?
శబరి యేకులమందు జన్మమొందె?

తే॥ యే కులంబున వీరంద ఱొచ్చినారు?
నీకృపా పాత్రులకు జాతి నీతులేల?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ వసుధాస్థలంబున వర్ణహీనుఁడు గాని
బహుళ దురా చార పరుఁడు గాని
తడపి కాసీయని ధర్మశూన్యుఁడుగాని
చదువ నేరని మూఢ జనుడుగాని
సకల మానవులు మె చ్చని కృతఘ్నుఁడుగాని,
చూడ సొంపును లేని శుంఠగాని,
యుప్రతిష్టలకు లో నైన దీనుఁడు గాని,
మొదటి ఏ మెఱుఁగాని మోటుగాని

తే॥ ప్రతిదినము నీదు భజనచేఁ బరఁగునట్టి
వానికే వంక లేదయ్య! వచ్చుముక్తి
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ ఇభకుంభములమీఁది కెగిరెడి సింగంబు
ముట్టు నే కుఱచైన మూషికమును ?
నవచూత పత్రముల్ నమ లెడి కోయిల
కొఱకు నే జిల్లేడు కొనలునోట ?
అరవింద మకరంద మనుభవించెడి తేఁటి
పోవునే పల్లేరు పూలకడకు ?
లలితమైన రసాల ఫలముఁ కోరెడి చిల్క
మెసవునే భ్రమత ను మ్మెత్తకాయ ?

తే॥ ఇలను నీ కీర్తనలు పాడ నేర్చినతఁడు
పరుల కీర్తనఁబాడునే యరసి చూడ
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ సర్వేశ! నీపాద సరసిజద్వయమందుఁ
జిత్తముంచఁగలేను జెదరకుండ
నీవైన దయయుంచి నిలిచియుండునట్లు
చేసి నన్నిపుడేలు సేవకుఁడను
వనజలోచన! నేను వట్టి మూర్ఖుఁడ జుమ్మి
నీ స్వరూపముఁజూడ నేర్పు వేగ
తనకుమారుల కుగ్గు తల్లి పోసినయట్లు
భక్తిమార్గం బను పాలుపోసి

తే॥ ప్రేమతోఁ నన్నుఁ బోషించి పెంచుకొనుము
ఘనత కెక్కించు నీదాసు గణములోన
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ జీమూతవర్ణ నీ – మోముతో సరిరాక
కమలారి యతి కళం కమునబడసె
సొగసైన నీ నేత్ర యుగముతో సరిరాక
నళిన బృందము నీళ్ల నడుమఁ జేరె
గరిరాజవరద నీ గళముతో సరిరాక
పెద్దశంఖము బొబ్బ పెట్టఁదొడఁగె
శ్రీపతి! నీదివ్య రూపుతో సరిరాక
పుష్పబాణుఁడు నీకుఁ బుత్రుఁడయ్యె

తే॥ ఇందిరాదేవి నిన్ను మో హించి విడక
నీకుఁ బట్టంపుసతి యయ్యె నిశ్చయముగ
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ హరిదాసులను నింద లాడకుండినఁ జాలు ఁ
సకల గ్రంథంబులు చదివినట్లు
భిక్ష మియ్యంగఁ ద ప్పింప కుండిన జాఁలు
జేముట్టి దానంబు చేసినట్లు
మించి సజ్జనుల వం చించ కుండినఁ జాలుఁ
నింపుగా బహుమాన మిచ్చినట్లు
దేవాగ్రహారముల్ దీయకుండినఁ జాలుఁ
గనక కంబపు గుళ్ళు గట్టినట్లు

తే॥ ఒకని వర్షాశనము ముంచకున్న జాలుఁ
బేరుకీర్తిగ సత్రముల్ పెట్టినట్లు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ ఇహలోక సౌఖ్యమ్ము లిచ్ఛగించెదమన్న
దేహ మెప్పటికి ద స్థిరత నొంద
దాయుష్యమున్న ప ర్యంతంబు పటుతయు
నొక్క తీరున నుండ దుర్విలోన
బాల్య యవ్వన సుదు ర్భల వార్ధకము లను
మూఁటిలో మునిఁగెడి ముఱికికొంప
భ్రాంతితోఁ దీని గా పాడుద మనుకొన్నఁ
గాల మృత్యువుచేతఁ గోలుపోవు

తే॥ నమ్మరాదయ్య! యిది మాయ నాటకంబు
జన్మ మిఁక నొల్ల నన్నేలు జలజనాభ!
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ భావంబు నీనామ భజన గోరుచునుండు
జిహ్వ నీకీర్తనల్ సేయగోఁరు
హస్తయుగ్మము నిన్ను యర్చింపఁ గోరును
కర్ణముల్ నీమీఁద కథలు గోరు
తనువు నీ సేవయే ఘనముగాఁ గోరును
నయనముల్ నీ దర్శ నంబు గోరు
మూర్ధమ్ము నీపాద ముల ్రమొక్కగ గోరు
ఆత్మనీద్దై యుండు నరసిచూడ

తే॥ స్వప్నములనైన నేవేళ - సంతతమును
బుద్ధి నీపాదములయందుఁ బూనియుండు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ పద్మాక్ష మమతచేఁ బరము నందెదమంచు
విఱ్ఱవీఁగెదమయ్య వెఱ్ఱిపట్టి
మా స్వతంత్రంబైన మదము కండ్లకుఁ గప్పి
మొగముపట్టదు కామ మోహమునను
బ్రహ్మదేవుండైన బైఁడిదేహము గల్గఁ
జేసి వేయక మమ్ము జెఱచె నతఁడు
తుచ్ఛమైనటువంటి తో లెమ్ముకలతోడి
ముఱికి చెత్తలు చేర్చి మూటకట్టె

తే॥ నీ శరీరాలు పడిపోవు టెఱుఁగ కేము
కాముకులమైత్రి మిఁకమిమ్ము గానలేము
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ గరుడవాహన! దివ్య కౌస్తుభాలంకార!
రవికోటి తేజ! సా రంగవదన!
మణిగణాన్విత హేమ మకుటాభరణ! చారు
మకరకుండల! లస న్మందహాస!
కాంచనాంబర ! రత్న కాంచీ విభూషిత!
సురవరార్చిత! చంద్ర సూర్య నయన
కమలనాభ! ముకుంద! గంగాధరస్తుత!
రాక్షసాంతక! నాగరాజ శయన!

తే॥ పతితపావన! లక్ష్మీశ బ్రహ్మజనక !
భక్తవత్సల! సర్వేశ పరమపురుష!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ పలుమాఱు దశరూప ములు ధరించితివేల?
నేకరూపముఁ బొందఁ వేల నీవు ?
నయమున క్షీరాబ్ధి నడుమఁ జేరితివేల?
రత్న కాంచన మంది రములు లేవె?
పన్నగేంద్రుని మీఁద జవ్వళించితివేల?
జలతారు పట్టెమం చములు లేవె?
ఱెక్కలుగల పక్షి నెక్కసాగితి వేల?
గ జ తురం గాందోళి కములు లేవె?

తే॥ వనజలోచన! యిటువంటి వైభవములు
సొగసుగా నీకుఁ దోచెనో? సుందరాంగ !
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహా శతకము



సీ॥ తిరుపతి స్థలమందుఁ దిన్నఁగా నేనున్న
వేంకటేశుఁడు మేఁత వేయలేఁడ ?
పురుషోత్తమునకుఁ నే బోయినఁజాలు జ
గన్నాథుఁ డ న్నంబునఁ గడపలేఁడ ?
శ్రీరంగమునకు నేఁ జేరబోయినఁ జాలు
స్వామి గ్రాసము పెట్టి సాఁకలేఁడ ?
కాంచీపురములోనఁ గదిసి నే కొలువున్న
గరివరదుఁడు పొట్ట గడపలేఁడ ?

తే॥ యెందుఁబోవక నేను నీ మందిరమున
నిలిచితిని నీకు నామీఁద నెనరు లేదు
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ తార్క్ష్యవాహన నీవు దండి దాత వటంచు
గోరి వేడుక నిన్నుఁ గొల్వ వచ్చి
యర్థి మార్గమును నే ననుసరించితి నయ్య
లావైన పదునాల్గు లక్షలైన
వేషముల్ వేసి నా విద్యా ప్రగల్భతఁ
జూపసాగితి నీకు సుందరాంగ!
యానందమైన నే నడుగ వచ్చిన దిచ్చి
వాంఛఁ దీర్చుము నీలవర్ణ! వేగ

తే॥ నీకు నా విద్య హర్షంబు గాక యున్న
తేప తేపకు! వేషముల్ దేనుజుమ్మి
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నాగేంద్రశయన! నీ నామ మాధుర్యంబు
మూడు కన్నుల సాంబమూర్తీ కెరుక
పంకజాక్ష! నీ బలపరాక్రమ మెల్ల
భారతీ పతి యైన బ్రహ్మ కెరుక
మధుకైటభారి! నీ మాయసమర్థత
వసుధలో బలిచక్ర వర్తికెరుక
పరమాత్మ! నీదగు పక్షపాతత్వంబు
దశశతాక్షుల పురం దరుని కెరుక

తే॥ వీరి కెఱుకగు నీకథల్ వింతలెల్ల
నరుల కెఱుకన్న నెవరైన నవ్వివోరె?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ అందరేమైన ని న్నడుగవచ్చెద రంచు
క్షీరసాగరమందు చేరినావు
నీచుట్టు సేవకుల్ నిలువకుండుటకు నై
భయద సర్పముమీద బండినావు
భక్తబృందము వెంటబడి చరించెద రంచు
నెగిసిపోయెడి పక్షి నెక్కినావు
మౌనులు నీద్వార - మాశింపకుంటకు
మంచియోధుల కాపు నుంచినావు

తే॥ లావు గలవాడనైతి వే లాగు నేను
నిన్ను జూతును? నాతండ్రి! నీరజాక్ష!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నీకథల్ చెవులలో, సోఁకుట మొదలుగాఁ
పులకాంకురము మేన బుట్టువాఁడు
నయమైన నీదివ్య నామకీర్తనలోన
మగ్నుండై దేహంబు మఱచువాఁడు
ఫాలంబుతో నీదు పాద యుగ్మమునకు
ప్రేమతో దండ మర్పించువాఁడు
హా పుండరీకాక్ష! హారామ! హరి! యంచు
వేడ్కతో! గేకలు వేయువాఁడు

తే॥ చిత్త కమలంబునను నిన్ను జేర్చువాఁడు
నీ దు లోకము నందుండు నీరజాక్ష
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ నిగమగోచర! నే నీకు మెప్పగునట్లు
లెస్సగా బూజింప లేనుసుమ్మి
నాకు దోచిన భూశ ణములు బెట్టెద నన్న
కౌస్తుభమణి నీకు కలదు ముందె
భక్ష్యభోజ్యముల న ర్పణముఁజేసెద నన్న
నీవు పెట్టితి సుధ నిర్జరులకు
గలమికొలదిగఁ గాను కల నొసంగెదమన్న
భార్గవీ దేవి నీ భార్యయయ్యె

తే॥ అన్ని గలవాఁడ నఖిల లో కాధిపతిని
నీకు భూషాదులను పెట్ట నెంతవాఁడ?
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ నవసరోజదళాక్ష  నన్ను బోషించెడి
దాతవు నీవంచు  ధైర్యపడితి
నా మనంబున నిన్ను  నమ్మినందుకుఁ తండ్రి!
మేలు నా కొనరింపు  నీలదేహ!
భళిభళీ! నీయంత  ప్రభువు నెక్కడఁ జూడఁ
బుడమిలో నీ పేరు  పొగడవచ్చు
ముందుఁ జేసిన బాప  ములు నశింపగఁ జేసి
నిర్వహింపుము నన్ను  నేర్పుతోడ

తే॥ పరమ సంతోషమాయె నా పాణములకు
నీఋణముఁ దీర్చుకొననేర – నీరజాక్ష!
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ ఫణుల పుట్టమీదఁ  బవ్వళించినయట్లు
పులుల చోటుల జేరఁ బోయినట్లు
మకరి వర్గంబున్న  మడుగు జొచ్చినయట్లు
గంగదాపున నిండ్లు  గట్టినట్లు
చెదలభూమిని జాప చేర బరచినట్లు
తోలు తిత్తిని బాలు పోసినట్లు
వెఱ్ఱివానికి బహు  విత్త మిచ్చినయట్లు
కమ్మగుడిసె మందు  గాల్చినట్లు

తే॥ స్వామి! నీభక్తవరులు  దుర్జనులతోడ
జెలిమి చేసినట్లయ్యిన  చేటువచ్చు
భూషణవికాస ! శ్రీధర్మ  పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ !  దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ దనుజసంహార! చక్ర ధరఁ నీకు దండంబు
ఇందిరాధిప! నీకు వందనంబు
పతిత పావన! నీకు బహు నమస్కారముల్
నీరజాత దళాక్ష! నీకు శరణు
వాసవార్చిత! మేఘ వర్ణ! నీకు శుభంబు
మందరధర! నీకు మంగళంబు
కంబుకంధర! శార్ఙ్గ కర నీకు భద్రంబు
దీనరక్షక ! నీకు దిగ్విజయము

తే॥ సకలవైభవములు నీకు సార్వభౌమ
నిత్యకళ్యాణములు నగు నీకు నెపుడు
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

సీ॥ మత్స్యావతారమై మడుగులోపల జొచ్చి
సోమకాసురుఁ ద్రుంచి చోద్యముగను
దెచ్చి వేదములెల్ల దేవతలెల్ల
మెచ్చియిచ్చితి నీవు – మేలునొంద
నా వేదముల నియ్య నాచార నిష్టల
ననుభవించుచు నుందు రవనిసురులు
సకల పాపంబులు – సమసిపోవు నటంచు
మనుజు లందరు నీదు – మహిమఁ దెలియ

తే॥ కుందరరదవింద నయనా ! నీ యునికి దెలియు
వారలకు వేగ మోక్షంబు వచ్చు ననఘ!
భూషణవికాస ! శ్రీధర్మ – పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! – దురితదూర !

# నరసింహ శతకము



సీ॥ కూర్మావతారివై కుధరంబు క్రిందను
గోర్కెతో మండవా కొమరు మిగుల
వరాహమూర్తివై – వనభూములను జొచ్చి
శిక్షింపవా హిర ణ్యాక్షు నపుడు
నరసింహమూర్తివై నరభోజను హిరణ్య
కశిపుని ద్రుంపవా కాంతిమీఱ!
వామనరూపివై – వసుధలో బలిచక్ర
వర్తి వణంపవా వైరముంచి

తే॥ ఇట్టిపనులెల్లఁ జేయఃగా నెవ్వరికిని
దగును నరసింహ! నీ కిది దగును గాక!
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

సీ॥ లక్ష్మీశ నీ దివ్య లక్షణగుణముల
వినఁజాల కెప్పుడు వెఱ్ఱినయితి
నా వెఱ్ఱి గుణములు నయముగా ఖండించి
నన్ను రక్షింపుమో నళినినేత్ర!
నిన్ను నే నమ్మితి నితర దైవముల నే
నమ్మలే దెప్పుడు నాగశయన
కాపాడినను నీవె కష్టపెట్టిన నీవె
నీపాద కమలముల్ నిరతి నేను

తే॥ నమ్మియున్నాను నీపాద నళినభక్తి
వేగ దయచేసి రక్షించు వేదవేద్య
భూషణవికాస ! శ్రీధర్మ పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

# నరసింహా శతకము



సీ॥ అమరేంద్రవినుత! ని - న్ననుసరించిన వారు
ముక్తిబొందిరి వేగ - ముదముతోడ
నీపాదపద్మముల్ - నెఱనమ్మియున్నాను
నాకు మోక్షంబిమ్ము - నళిననేత్ర!
కాచి రక్షించునన్ - గడతేర్చు వేగమే
నీ సేవకునిఁ జేయు - నిశ్చయముగఁ
గాపాడినను నీకుఁ - గైంకర్యపరుఁడనై
చెలఁగి నీపనులను - జేయువాఁడ

తే॥ ననుచుఁ బలుమారు వేఁడెద - సజ్జనాభ!
నాకుఁ బ్రత్యక్షమిగు నిన్నె - నమ్మినాను
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !

సీ॥ శేషప్పయను కవి - చెప్పిన పద్యముల్
చెవుల కానందమై - చెలగుచుండు
నే మనుజుండైన - నెలమి నీ శతకము
భక్తితో విన్న - సత్ఫలము గలుగు
జెలఁగి యీ పద్యముల్ - చేర్చి వ్రాసినవారు
కమలాక్షు కరణను - గాంతురెపుడు
నింపుగా బుస్తకం - బెపుడు బూజించిన
దురిత జాలంబులు - దొలగిపోవు

తే॥ నిద్ది పుణ్యాకరం బని - యెపుడు జనులు
కష్టమనక పఠించినన్ - గలుగు ముక్తి
భూషణవికాస ! శ్రీధర్మ - పుర నివాస !
దుష్టసంహార ! నరసింహ ! - దురితదూర !